ప్రజాశక్తి

శుక్రవారం 5 జులై 2024 8 పేజీలు


ప్రకాశం


బాపట్ల

సమ్మిళిత అభివృద్ధికి ప్రాధాన్యం

- అల్లూరి నేటి యువతకు ఆదర్శం
- కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ జిల్లాలో సమ్మిళిత అభివద్ధికి ప్రాధాన్యం ఇస్తానని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతిని పురస్కరించుకుని ఒంగోలులోని గిరిజన భవనంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను నేటితరం


నివాళులర్పిస్తున్న కలెక్టర్

యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్య సాధనతోపాటు గిరిజనుల హక్కులపై అల్లూరి అలుపెరగని పోరాటం చేశారని ఆమె కొనియాడారు. ఆయన స్ఫూర్తితో జిల్లాలోని గిరిజనుల సర్వతో ముఖాభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసు కుంటా మని ప్రకటించారు. గిరిజనుల ఆరోగ్యం,విద్య, నైపుణ్యాభివద్ధి, గిరిజన మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ▶ 2లో


రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేస్తున్న మెప్మా ఆర్‌పిలు

బంద్ విజయవంతం

- ప్రైవేట్ విద్యా సంస్థల యూనియన్ సంపూర్ణ మద్దతు
- పాఠశాలకు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించిన వైనం

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్, బాపట్లజిల్లా

నీట్ ,నెట్ పరీక్ష పేపరు లీకేజీలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో విజయవంతంగా జరిగింది. బంద్‌కు ప్రైవేటు విద్యాసంస్థల యూనియన్ సంపూర్ణ మద్దతు తెలిపింది. పాఠశాలలకు ముందుగానే సెలవు ప్రకటించి దేశ వ్యాప్త బంద్‌కు సహకరించారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు పాటు మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, రాచర్ల, దర్శి, యర్రగొండపాలెం శింగరాయకొండ, కంభం, బేస్తవారపేట, చీమకుర్తి, నాగులుప్పలపాడు, పామూరు, దోర్నాల, కొత్తపట్నం. కొండపి మండలాలలో విద్యార్థి సంఘాల


ఒంగోలులో బంద్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు.బాపట్ల జిల్లాలోని బాపట్ల, చీరాల, అద్దంకి, రేపల్లె, నగరం, పంగులూరు, కొల్లూరు, నిజాం పట్నం మండలాల్లో ర్యాలీలు నిర్వహించి పాఠశాలలను మూయించారు. ఒంగోలులో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో నగరంలో తిరిగి అన్ని పాఠశాలలను మూయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్త విద్యాసంస్థల బందును జిల్లాలో విజయ వంతం చేసినందుకు సహకరించిన విద్యార్థులకు వివిధ పాఠశాలల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పేపర్ లీకేజీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌టిఎ సంస్థను తక్షణమే రద్దు చేయాలని, నీట్ పరీక్షా బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ మాట్లాడుతూ ఎన్‌టిఎ సంస్థ పరీక్షలు నిర్వహించటానికి అర్హత కోల్పోయిందని ఆ సంస్థ పేపర్లను లీకేజీలు చేస్తూ అమ్ముకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తుందన్నారు ఈ సంస్థపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా సమర్థించుకోవడం దుర్మార మన్నారు. పిడిఎస్‌యు జిల్లా నాయకులు శ్యామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య ప్రైవేటీకరణ చేస్తుందని, అందులో భాగంగానే పేదవారికి చదువును దూరం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర కార్యదర్శి బి.వీరాస్వామి, పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చీరాలో బంద్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉచిత ఇసుక ఎప్పుడు?

- 42 వేల టన్నుల పాత నిల్వలు సీజ్
- కొత్త పాలసీ వచ్చాక సరఫరా చేయాలని నిర్ణయం
- ఇసుక అందుబాటులోకి వస్తే పుంజుకోనున్న భవన నిర్మాణ రంగం



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఉచిత ఇసుక కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీని ఎప్పుడు అమలు చేస్తారా?అని వేసి చూస్తున్నారు. నిర్మాణ రంగంలో ఆశలు కనిపిస్తున్నాయి. ఇసుక ఉచితంగా ఇస్తే ఈరంగం పుంజు కుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిర్మాణ రంగం సజావుగా సాగితే దీనిపై ఆధారపడిన అనేక రంగాల్లోనూ వ్యాపారాలు పెరుగుతాయి. ఉపాధికి సానుకూలంగా ఉంటుంది. ప్రభుత్వం మారినందున చంద్రబాబు ఇచ్చిన హామీ అమలుపై అందరూ దృష్టి సారించారు. త్వరలోనే ఇసుకపై విధానం రావాల్సి ఉంది. గత ప్రభుత్వం ఇసుకను టన్నుల లెక్కన తూకమేసి అమ్మింది. పెద్దపెద్ద బిల్డర్లే కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడ్డారు. ఫలితంగా నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. సామాన్యులైతే చిన్న ఇల్లుకట్టుకోవాలన్నా నానా అవస్థలు పడ్డారు. అంతకు ముందు ఉచితంగా ఉన్న ఇసుకను ఆదాయం కోసం ప్రభుత్వం విక్రయాలకు తెరలేపింది. దాని వల్ల నిర్మాణ రంగం కూడా కుదేలైంది. పనులు ఆపేశారు.కూలీలకు పనులు పోయాయి.ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున నష్టపోవాల్సివచ్చింది. ఎన్నికల్లోనూ ఇసుక ప్రభావం తీవ్రంగా ఉందని వైసిపి నేతలు ఓడిపోయాక ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. దీన్ని గమనించిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఇసుకను ఉచితంగా ఇస్తామని ప్రకటించారు. దీంతో నిర్మాణరంగంలో ఆశలు పెరిగాయి. భవననిర్మాణ కార్మికులు కూడా ఇసుక ఫ్రీగా వస్తే పనులు వస్తాయని ఆశపడ్డారు. ప్రభుత్వానికి ప్రతికూలంగా ఓటేశారని విశ్లేషణలు ఉన్నాయి. ఇపుడు ఉచిత ఇసుక కోసం ఎదురు చూస్తున్నారు. కొత్త విధానం రావాలి. దీనిపై రాష్ట్రప్రభుత్వం ఇంకా దృష్టి సారించలేదు. ముఖ్యమంత్రి నేరుగా ప్రకటించిన హామీల్లో ▶ 2లో

ఉచిత ఇసుక ఎప్పుడు ?

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. రాష్ట్రమంతటా ఇసుకపై ఆయన కీలకంగానే ప్రకటన చేశారు. ప్రభుత్వం మారగానే జిల్లాలో ఉన్న నిల్వలను మైనింగ్ అధికారులు సీజ్ చేశారు. జరుగుమల్లి, ఒంగోలు మార్కెట్ యార్డులో ఉన్న నిల్వలు సీజ్‌చేశారు. ఈ రెండు చోట్ల 42వేల టన్నుల ఇసుక ఉందని మైనింగ్ డీడీ జగన్నాథరావు తెలిపారు. ప్రభుత్వం నుంచి కొత్త ధరలు రాగానే సరఫరాకు మళ్లీ చర్యలు తీసుకుంటామన్నారు. ధరలు భారీగానే తగ్గుతాయన్నారు. అయితే ఈ నిల్వలను అలా ఉంచితే ప్రస్తుతం కొత్త విధానం ఎలా ఉంటుందో చూడాలి. ఇసుక ఫ్రీ అని చంద్రబాబు చెప్పారు.అందుబాటులో ఉన్న దాన్ని ఉచితంగా తెచ్చుకునే వీలున్నా రవాణా ఖర్చులు గతంలో భరించారు. ఉదాహరణకు ఐదేళ్ల క్రితం గుండ్లకమ్మ నుంచి ఒంగోలుకు ట్రక్కు ఇసుక రావాలంటే అన్ని కూలీలు, రవాణా ఛార్జీలతో రూ.1500 వచ్చేది. వైసిపి ప్రభుత్వంలోదీనికి ధరపెట్టారు.టన్ను రూ.470 నిర్ణయించారు. ఇలా ట్రక్కుకు నాలుగు టన్నులు, రవాణాఛార్జీలు కలుపుకుంటే రూ.3వేలకు చేరింది. ఉచిత విధానంతో కేవలం రవాణా ఛార్జీలు,ఎత్తుడు కూలి వంటివి భరించాల్సి ఉంది. ఏదేమైనా సగానికి సగం ధర తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు లేనందున వాగులు, వంకల్లోనీళ్లు లేవు. వరదలు వస్తేనే నదుల్లో ఇసుక వస్తుంది. భారీగా ఇసుక అందుబాటులో లేదు. జిల్లాలో గుండ్లకమ్మ, మన్నేరు, పాలేరు నదుల్లో ఇసుక రీచ్‌లు ఉన్నాయి. ఇంకా చిలకలేరులోనూ ఇసుక రీచ్‌లున్నాయి. ఇపుడు అక్కడా పెద్దగా ఇసుక లేదు. ఇతర ప్రాంతాలనుంచి తెప్పించి ఇవ్వాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. వాగులు,వంకల్లో అందుబాటులో ఉన్న ఇసుకను పరిసర ప్రాంతాల జనం వినియోగించుకొనేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకపోవచ్చని భావిస్తున్నారు. ఏదేమైనా త్వరలోనే ఇసుక ఫ్రీ విధానం అమలులోకి రావాల్సి ఉంది.

సమ్మిళిత అభివృద్ధికి ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

చూస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ఈ దిశగా సమర్థంగా అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. చదువుకు దూరమైన గిరిజన బిడ్డలు తిరిగి పాఠశాలలకు వెళ్లేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, బీసీ సంక్షేమ అధికారి అంజల, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మానాయక్. మైనారిటీ సంక్షేమ అధికారి నారాయణ, ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్‌నాయక్, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, గిరిజన సంఘాల నాయకులు పేరం సత్యనారాయణ, ఈగా శ్రీనివాసరావు, భూమని మంతన్న, రమావత్. సైదా నాయక్, రాపూరి, శ్రీను, శ్రీరామ శ్రీనివాసరావు, యకసిరి అంజిబాబు, చలంచర్ల ప్రసాద్, మాణికల గోపాలకష్ణ, పత్తావత్ రాము నాయక్ పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న నాటక మండలి సభ్యులు

పుస్తకాలు పంపిణీ

ఒంగోలుసబర్బన్ : కొప్పోలు గ్రామంలో మన్యంవీరుడు అల్లూరి సీతారామ రాజు 127వ జయంతిని అల్లూరి సీతారామరాజు నాటక మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బివిఆర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాతపుస్తకాలు, పరీక్ష అట్టలు, జామిట్రీబాక్సులు,పెన్నులు, అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాట్రగడ్డ నాగేశ్వరావు, కోనంకి చిరంజీవి, వీరగంధం శ్రీనివాసరావు, అంజిరెడి, మోడుబోయిన నాగరాజు, కొండరాజు రమేష్, శింగమనేని సుబ్బారావు, ఘంటమనేని శ్రీనివాసరావు, యు.నాగేశ్వరావు, పెళ్లూరి శ్రీనివాసరావు ,గంగాడి రామకష్ణ, పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఉస్మాం రమణయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కోడెల కోటయ్య, రమణబాబు, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

జేసీ శ్రీధర్‌కు సన్మానం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా సంయుక్త కలెక్టర్‌గా సిహెచ్. శ్రీధర్ నిబద్ధతతో పని పనిచేసి మంచిపేరు సంపాదించుకున్నారని జిల్లా కలెక్టర్ వెంకటమురళి అన్నారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకట మురళికి ఆహ్వానం, పదోన్నతిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా వెళ్తున్న శ్రీధర్‌కు వీడ్కోల్ సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ శ్రీధర్, కలెక్టర్ వెంకట మురళిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్‌డిఓలు, రవీందర్‌సూర్యనారాయణరెడ్డి, హేలా షారోన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కెవిపాలెంకు సాగరు నీరివ్వండి

సిపిఎం ఎంపిటిసి అశ్వని

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని కూనంనేనివారిపాలెంకు సాగరు జలాలలను అందించాలని కెవిపాలెం సిపిఎం ఎంపిటిసి వేమా అశ్విని కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ హాలులో జరిగిన మండల పరిషత్ సమావేశానికి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని తెలిపారు. సమావేశంలో సాధారణ అంశాలపై చర్చలు జరిపారు. కార్యక్రమంలో కెవి పాలెం ఎంపిటిసి వేమా అశ్విని మాట్లాడుతూ కెవిపాలెం ప్రజలు ఫ్లోరిన్ నీటితో అల్లాడుతున్నారన్నారు. రామతీర్థం జలాశయం నుంచి గత పదేళ్ల క్రితం పైపులైను వేసినా మంచినీరు అందలేదన్నారు. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. నాయుడు చెరువును మంచినీటి చెరువుగా గుర్తించి, సాగరు నీటితో నింపితే కెవి పాలెం ప్రజలకు చాలా సౌలభ్యంగా ఉంటుందన్నారు. కిడ్నీ వ్యాధులు నుంచి కాపాడిన వారవుతార న్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కెవిపాలెంకు మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిడిఓ, ఎంపిటిసిలు, సర్పం చ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వంగవీటి రంగా చిరస్మరణీయుడు

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

వంగవీటి రంగా చిరస్మరణీయుడని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గురువారం దర్శి గడియార స్తంభం సెంటర్లో వంగవీటి రంగా 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యతో కలిసి గొట్టిపాటి లక్ష్మి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ వంగవీటి రంగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కాలేకపోయినా కాపులకు మాత్రం నాయకుడిగా మిగిలిన అన్ని చోట్ల విగ్రహాలు వేసే స్థాయికి ఎదిగారన్నారు. జైల్లో ఉండే గెలిచిన ఘనత వంగవీటి రంగాకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమాలలో జనసేన నాయకులతో పాటు డాక్టర్ లలిత సాగర్, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, దారం సుబ్బారావు, సంఘ తిరుపతిరావు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గొట్టిపాటి లక్ష్మి, లలిత సాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

రంగా సేవలు చిరస్మరణీయం: కందుల విగ్నేష్ రెడ్డి

పొదిలి: వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేష్‌రెడ్డి అన్నారు. గురవారం పొదిలి పట్టణంలోని గుద్దేటివారి వీధిలో వంగవీటి మోహనరంగా 77వ జయంతి వేడుకలు కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా విజయవాడ నగరంలో రంగా సేవలు మరిచిపోలేనివన్నారు. అనంతరం రంగా చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కేక్ కోసి మహిళలకు,



రంగా జయంతి సభలో మాట్లాడుతున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

యువకులకు పంచిపెట్టారు. టిడిపి నాయకులు మునిశ్రీను కందుల విఘ్నేష్‌రెడ్డిని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జ్యోతిమల్లికార్జున, ఠాగూర్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రంగా విగ్రహానికి శంకుస్థాపన

శింగరాయకొండ: శింగరాయకొండలోని కందుకూరు రోడ్‌లో గురువారం వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. శీలం రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చీమకుర్తి కృష్ణ, మించల బ్రహ్మయ్య, జనసేన నాయకులు అడుసుమల్లి సుధాకర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు రావినూతల కోటిమాధవ, బీసీ నాయకుడు అంకెపల్లి బంగారుబాబు, అల్లు అర్జున్ ఫ్యాన్స్ నాయకులు కూనపురెడ్డి శివ, చిరంజీవి ఫ్యాన్స్ నాయకుడు మోరుబోయిన వెంకట్రావు, వార్డు సభ్యులు వలేటి రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆక్రమణలపై చర్యలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని ఎస్‌వికెపి కళాశాల రోడ్డులో గల అరవింద సమగ్ర విద్యా కేంద్రం యాజమాన్యం బావిని కూల్చి.. సత్రాన్ని ఆక్రమించి.. అనే శీర్షికతో ఆక్రమణ వార్త 'ప్రజాశక్తి' మినీలో గురువారం ప్రచురితమైంది. ఈ కథనంపై జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా స్పందించారు. మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌కు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కిరణ్ ప్రజాశక్తితో మాట్లాడారు. ఆ పాఠశాలలో జరిగిన ఆక్రమణపై చర్యలు తీసుకుంటామన్నారు.

కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాజకీయ నాయకుడికి అన్ని పార్టీలకు చెందిన నాయకులు, అన్ని వర్గాల నాయకులకు ఆదరాభిమానాలు చూరగొన్న గొప్ప నేత కొణిజేటి రోశయ్య అని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు (ఏపీ) డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు అన్నారు. గురువారం యర్రగొండ పాలెం పట్టణంలోని మెయిన్ రోడ్డులో కొణిజేటి రోశయ్య 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిలువెత్తు రూపం, వాక్పటిమ, రాజకీయ చతురత రోశయ్య సొంతమన్నారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన విగ్రహాన్ని యర్రగొండపాలెం పట్టణంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవి నారాయణ, సూరె వెంకట స్వామి, రామచంద్రయ్య, అప్పారావు, వెంకటయ్య గౌడ్, ఇమ్మడిశెట్టి శివకుమార్, యక్కలి ప్రసాద్, సూరె సుబ్రమణ్యం, కొత్తమాసు కిశోర్, మాదాల ప్రవీణ్, కందూరి రాజబాబు, సుబ్బలు తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణానికి చెందిన ఎస్ఎంఆర్ అండ్ సన్స్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ జబీవుల్లా పుట్టినరోజు సందర్భంగా గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని సన్‌జో సేవాలయంలో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. వారి మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జబీవుల్లా మాట్లాడుతూ మానసిక వికలాంగులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని చెప్పారు. వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఆర్ అండ్ సన్స్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ రవీంద్రకు ఘన సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



డాక్టర్ రవీంద్రను సన్మానిస్తున్న దృశ్యం

యర్రగొండపాలెంనకు చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ మన్నె రవీంద్రను ఘనంగా సన్మానించారు. గురువారం మార్కాపురంనకు చెందిన మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆయన మిత్ర బృందం యర్రగొండపాలెం పట్టణంలో ఇటీవల నూతనంగా నిర్మించిన రవీంద్ర మల్టీ స్పెషాలిటీ వైద్యశాలను సందర్శించారు. అనంతరం పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్నె రవీంద్రను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మాజీ రైల్వే బోర్డు మెంబర్ ఎంఎన్ రెడ్డి, మద్దాని కృష్ణ, శీలం వెంకటరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అల్లూరి సీతారామరాజు

ప్రజాశక్తి-దర్శి

అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యం కోసం ప్రాణం త్యాగం చేసిన మహనీయుడని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి, పింగళి వెంకయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని తయారు చేసి దేశ ప్రతిష్టను ఇనుమడింప చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు గండికోటి స్టీవెన్, తలారి కోటయ్య, కమిషనర్ మహేశ్వరరావు, కౌన్సిలర్లు దారం నాగవేణి, సుబ్బారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



దర్శిలో సీతారామరాజుకు గొట్టిపాటి లక్ష్మి నివాళి

సిఎస్ పురం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. టీడీపి, జనసేన, బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బి వెంగయ్య, ఎస్‌సి మాలకొండయ్య, మన్నేపల్లీ శ్రీనివాసులు, రామకృష్ణ, మరాజు, పి రవికుమార్, ఇండ్ల సత్యం, ఆర్‌కె వలి, డి.నాగరాజు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత అవసరం

ప్రజాశక్తి-సిఎస్‌పురం



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్ వర్మ

పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత ఎంతో అవసరమని మండల విద్యాశాఖ అధికారులు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి తెలిపారు. మండలంలోని చింతపూడి గ్రామానికి చెందిన గుంటిమడుగు శ్రీనివాస్‌వర్మ తన ఆర్థిక సాయంతో విద్యార్థులకు అవసరమైన విద్యా కిట్లు అందజేశారు. సి నాగులవరం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు తన సొంత నిధులతో పెన్సిల్లు, పెన్నులు, నోటుబుక్స్, రాత పుస్తకాలు, పలకలు, హైస్కూల్ విద్యార్థులకు జామెంట్రీ బాక్స్‌లు, పెన్నులు అందజేశారు. చింతపూడి ఎంపీపీ ఎస్ ప్రాథమిక కోమటిగుంట్ల, పెద్దరాజుపాలెం పాఠశాలలకు ఉచితంగా అందజేశారు. దాత శ్రీనివాస్‌వర్మను పలువురు అభినందించారు. ఈ పాఠశాల అభివృద్ధికి ఆయన సహకారం చాలా అవసరమని ఎంఇఓలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు, రియాజ్ బాషా, హస్తి, వీరాంజనేయులు, షేక్ పాదుషా, కిరణ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, నాగిశెట్టి చినమాల కొండయ్య, పి రవికుమార్, బొబ్బురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక ఆత్మహత్య

ప్రజాశక్తి-గిద్దలూరు



రవణమ్మ (ఫైల్)

గిద్దలూరు పట్టణంలో విషాదం నెలకొంది. తల్లి మందలించిందనే నెపంతో కూతురు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలోని కొంగలవీడు వీడు రోడ్డు బ్రహ్మం గారి గుడి వద్ద గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. కొంగలవీడు రోడ్డులోని బ్రహ్మం గారి దేవస్థానం సమీపంలో నివాసం ఉంటున్న బోయిలపల్లి రంగమ్మ తన కూతురుకి పెళ్లి సంబంధాలు చూస్తుండటంతో అది నచ్చని తన కూతురు రవణమ్మ(15) తల్లితో గొడవపడి కిరోసిన్ పోసి నిప్పంటించుకోగా అక్కడికక్కడే మృతి చెందింది. ప్రస్తుతం రవణమ్మ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. సంఘటనా స్థలానికి చేరుకున్న అర్బన్ సిఐ వైవీ సోమయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



కారు బైకు ఢీ.. ఒకరు మృతి

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం మండలం జంగంగుంట్ల సమీపంలో అనంతపురం అమరావతి జాతీయ రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. మార్కాపురం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ ఇద్దరు వాహనదారులకు ఎదురుగా ఓ కారు రాంగ్ డైరెక్షన్‌లో వచ్చి ఢీకొనగా ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా కారులో ఉన్న వారికి ఎయిర్ బెలూన్స్ తెరుచుకొని ప్రాణాలతో బయటపడ్డారు. అటుగా వెళ్తున్న సబ్ కలెక్టర్ అక్కడి పరిస్థితిని గమనించి క్షతగాత్రులను ఆసుపత్రికి అంబులెన్స్‌లో పంపించారు. మృతుడు కందులాపురం గ్రామానికి చెందిన సోముల సుబ్బారెడ్డి(45)గా గుర్తించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కంభం ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం అతని మృతదేహానికి అంతక్రియలు జరిపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


85 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని వద్దిమడుగు గ్రామంలో మార్కాపురం పట్టణానికి చెందిన ఊర్మిళ హాస్పిటల్ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ ఊర్మిళ 85 మందికి పలు రకాల వైద్య పరీక్షలు గురువారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు యద్దనపూడి విలియం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఎన్నిక పిచ్చయ్య, ఎంపిటిసి చెక్కర వెలిగొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో విలియం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని కొనియాడారు. వైద్యాధికారి ఊర్మిళ స్త్రీలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు యద్దనపూడి విలియం, సర్పంచ్ పిన్నిక పిచ్చయ్య, ఎంపిటిసి చెక్కెర వెలుగొండయ్య, ఉపసర్పంచ్ బూదాల యుతామ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కిడ్నాప్‌కు గురైన వ్యాపారి విడుదల

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్



వెంకట్ రెడ్డి

మండలం బిరుదుల నరవ గ్రామంలో కిడ్నాప్‌నకు గురయిన మిర్చి వ్యాపారిని గొట్టిపడియ గ్రామంలో వదిలిపెట్టి వెళ్లినట్లు వ్యాపారి రావి వెంకటరెడ్డి పోలీసులకు ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలం వద్దకు వెళ్లి వెంకటరెడ్డిని అదుపులోకి తీసుకొని మార్కాపురం నకు తరలించారు. వెంకటరెడ్డిని కిడ్నాప్ చేసిన వారి వివరాలు రాబడుతున్నట్లు సమాచారం.



మాట్లాడుతున్న సుభాషిని

మహిళా ఉద్యమ మణిపూస మానికొండ సూర్యవతి

ప్రజాశక్తి - బాపట్ల

స్వాతంత్ర్య ఉద్యమంలో మహిళల సమస్యల కోసం పోరాడిన మానికొండ సూర్యవతి చిరస్మరణీయులని ఐద్వా జిల్లా నాయకురాలు టి సుభాషిణి అన్నారు. సూర్యవతి 31వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సూర్యవతి చిత్రపటానికి పూలమాలవేసి గురువారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సుభాషిని మాట్లాడుతూ 1936లో గ్రామీణ స్త్రీల సమస్యలను అధ్యయనం చేసి మహిళలను చైతన్యపర్చి మహిళా సంఘం ఏర్పాటు చేయాలనే సంకల్పంతో 1936లో తూర్పు కృష్ణాలో 56మందితో మహిళా సంఘాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. 1942లో కృష్ణాజిల్లా గరికపర్రులో జరిగిన మహాసభలో సూర్యవతి కార్యదర్శిగా ఎన్నికయ్యారని అన్నారు. స్త్రీలకు విద్యా సౌకర్యాలు కల్పించాలని, పురుషులతో సమానంగా కూలి ఇవ్వాలని, ఆస్తి హక్కు కల్పించాలని ఆరోజుల్లోనే డిమాండ్ చేశారని అన్నారు. మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు, ప్రసూతి ఆసుపత్రులు కట్టించాలని మహాసభలో తీర్మానాలు చేసి బ్రిటిష్ ప్రభుత్వానికి పంపారని అన్నారు. తర్వాత కాలంలో వాటి సాధనకు అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. ఆమె ఆశయాలను నేటి మహిళలు ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో శ్రీదేవి, కళ్యాణి, నాగలక్ష్మి, కృష్ణ కుమారి, శిరీష పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన మెడికల్ అసోసియేషన్ కమిటీ

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - రేపల్లె

ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఆడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోషియేషన్ సర్వసభ్య సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు నాగ వర్ధన్ అధ్యక్షతన పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు గురువారం నిర్వహించారు. కార్య వర్గం కాల పరిమితి ముగియటంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అసోసియేషన్ తాలూకా అధ్యక్షులుగా గళ్ళ చక్రధరరావు, కార్యదర్శిగా వేజెండ్ల సుభుషన్ బాబు, కోశాధికారి వైవి కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ సారంగపాణి, పబ్లిసిటీ సెక్రటరీ పులి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగ వర్ధన్ మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖ గుర్తింపు పొందిన మొదటి యూనియన్ తమదేనని అన్నారు. నిజాయతీగా సేవలందించే ఉద్యోగులను ఆహ్వానిస్తామని అన్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బిఎస్ఎన్ శేషాద్రి తెలిపారు. ఎపి పురపాలక కమిషనర్ ఆదేశాల ప్రకారం సీజనల్ వ్యాధులు ప్రబల కుండా డ్రైన్లు, నాలాలు క్లీనింగ్ కోసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా మున్సిపల్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూంకు 9849907296, 9154200435 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ప్రజలు కంట్రోల్ రూంకు ఫోన్ చేసి సమస్యలను తెలియజేయ వచ్చని తెలిపారు.

విద్యా సంస్థల బంద్ సంపూర్ణం



బాపట్లలో బంద్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



అద్దంకిలో బంద్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

నీట్ పేపర్ లీక్ కావడంతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరగాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ పట్టణంలో విజయ వంతం చేశారు. ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలను గురువారం మూయించారు. ఈసంధర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎన్ భానుతేజ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజి వల్ల వైద్య విద్యార్థులు నష్టపోయారని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ విద్యా సంస్థల్లో సుమారు 61వేల పాఠశాలను ప్రభుత్వం మూసివేసిందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ విద్యా రంగం విచ్చలవిడిగా పెరగటం వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. వివిధ విశ్వవిద్యాలయాల్లో ప్రశ్నిస్తున్న విద్యార్థులపై బనాయిస్తున్న అక్రమకేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయిలో విద్యా రంగంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన బంద్ పట్టణంలో విజయవంతమైనది. తక్షణమే ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజీ అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అవినాష్, నితిన్, శివమణి, ఆనంద్, బాబీ, ఆదిత్య పాల్గొన్నారు.

నగరం : నీట్ పేపర్ లీకేజికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ నగరం మండలంలో గురువారం చేశారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు వై నవీన్ ప్రైవేట్, ప్రభుత్వ విద్య సంస్థలను ఉల్లిపాలెం హై స్కూల్, నగరం ఎస్‌విఆర్ఎం కాలేజీ, ఇతర విద్యా సంస్థలకు ఎస్ఎఫ్ఐ నేతలు వెళ్ళి బంద్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు వై నవీన్ మాట్లుడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆరోపించారు. వివిధ యూనివర్శిటీల్లో ఉధ్యమం చేస్తున్న విద్యార్థి నాయకులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తి వేయాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో విద్యా రంగంలోని సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సూర్య, హేమ పాల్గొన్నారు.

అద్దంకి : నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా దేశ వ్యాప్తంగా చేపట్టిన విద్యా సంస్థల బంద్ ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం సంపూర్ణంగా నిర్వహించారు. పట్టణంలో ప్రవేట్ జూనియర్ కాలేజీలు, స్కూల్స్, భాష్యం, చైతన్య స్వచ్ఛందంగా మూసేసి బంద్‌కు సహకరించారు. విద్యా సంస్థలు బంద్ చేయించి విద్యార్థులు ర్యాలి నిర్వహించారు. బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు షేక్ బాజీ, స్టూడెంట్స్ ఇ నితిన్, డి శాలెంరాజ్, ఎ వెంకీ, సత్య పాల్గొన్నారు.

పంగులూరు : నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నిరసనగా చేపట్టిన బంద్ పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులు బంద్ చేశారు. విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు తలపనేని రామారావు మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేట్ విద్యా సంస్థలు, కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేయడం, నర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. అందులో భాగమే నీట్ పరీక్ష లీకేజ్ అని అన్నారు. విద్యార్థులంతా ప్రభుత్వ విధానానికి నిరసనగా బంద్‌కు మద్దతు తెలపాలని కోరారు. విద్యార్థులు నాని, శ్రీనివాసరావు, వెంకట్, అనురుద్, మస్తాన్ పాల్గొన్నారు.

కొల్లూరు : నీట్ నెట్ పరీక్ష పేపరు లీకేజీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ చేశారు. అనంతవరం, దోనేపూడి, కొల్లూరులోని ప్రైవేట్, ప్రభుత్వ విద్యా సంసలన్నీ బంద్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు అభిషేక్, విజయేంద్ర మాట్లాడారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎన్‌టిఎను ప్రక్షాళన చేయాలని అన్నారు. పరీక్ష నిర్వహణపై బాధ్యతారాహిత్యంగా నీట్ నెట్ పరీక్ష పత్రాల లీకులకు కారణమైన ఎన్‌టిఎ రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు చొప్పర కోటేశ్వరావు, చైతన్య, జయశంకర్, రామాంజనేయులు పాల్గొన్నారు

రేపల్లె : నీట్ పేపర్ లీకేజికి కారణమైన వారిని శిక్షించి, లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థలను ఎస్ఎఫ్ఐ నాయకులు బంద్ చేయించారు. కొన్ని విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం సూర్య ప్రకాష్, డివిజన్ ఉపాధ్యక్షులు వై నవీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. వైద్యవిద్యార్థుల భవిషత్ నష్టపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, హేమ నాగ శ్రీ,ప్రసాద్ పాల్గొన్నారు.

నిజాంపట్నం : నీట్ పేపర్ లీకేజికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేతలు స్కూళ్లు, కాలేజీలను బంద్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎన్ శివశంకర్ మాట్లుడారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. నీట్ పేపర్ లీకేజి వల్ల 24లక్షలు మంది వైద్య విద్యార్థుల భవిషత్ ప్రశ్నార్ధకంగా మారిందని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో విద్యా సంస్థలను మూసివేస్తూ, ప్రవేటికరిస్తు ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీలను, పాఠశాలలను ప్రోత్సహించటం సిగ్గుచేటని అన్నారు. భవిష్యత్తులో దేశ వ్యాపతంగా విద్యార్థి సంఘాలు జెఎసి ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ చంద్, ఎన్ తారక రామ క్రిష్ణ పాల్గొన్నారు.

చీరాల : నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ పట్టణంలో విజయవంతం చేశారు. ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు సాధిక్ మాట్లాడారు. పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్‌టిఎను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు దినేష్, నవీన్, రాకేష్, పాల్, విష్ణువర్ధన్, కోటేశ్వరరావు, అనిల్, సూర్య పాల్గొన్నారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



కొల్లూరులో బంద్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



రేపల్లెల్లో బంద్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బాలల పరిరక్షణ చట్టాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

బాలల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎన్ పార్వతి అంగన్‌వాడీలకు సూచించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ అవగాహన సదస్సుకు బాలల పరిరక్షణ అధికారి పి పురుషోత్తం హాజరై మాట్లాడారు. భారతీయ న్యాయ సహిత నూతన చట్టాల వందరోజుల అమలు కార్యక్రమాన్ని అంగన్‌వాడీలు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ అంశంపై అంగన్‌వాడీలకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పట్టణ, మండల సెక్టార్ల సూపర్వైజర్లు జ్యోతి, త్రివేణి, ఎల్‌సిపిఓ మౌనిక, ఇన్చార్జి పిఓ స్వప్న, కృష్ణ, అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు. బాలాసదనంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ పీడీ కె ఉమ, కార్యాలయ సూపరెంటెంట్ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

విద్యార్థులకు విద్యాకిట్లు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠ్యాంశ బోధనతోపాటు సంసిద్ధత కార్యక్రమాలపై దృష్టి సారించాలని చీరాల డిప్యూటీ డిఇఓ ఎం నిర్మల సూచించారు. మండలంలోని కొండమూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆమె గురువారం పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బెల్టు, బ్యాగుతో ఉన్న కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంసిద్ధత కార్యక్రమాల్లో భాగంగా ప్రతి విద్యార్థికి అక్షరాలు, పదాలు నేర్పించడం ద్వారా భాషా జ్ఞానం పెంపొందించాలని అన్నారు. విద్యా కిట్లను సమగ్ర శిక్ష సీఈఓ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. మండలంలోని 6 ఉన్నత, 7ప్రాథమికోన్నత, 31 ప్రాథమిక పాఠశాల్లోని 3511 మంది బాల బాలికలకు విద్యా కిట్లను అందజేసినట్లు ఎంఇఓ కె నాగభూషణం, జి వీరాంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ ఆదినారాయణ చౌదరి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ హరిబాబు, సీఆర్పీలు సురేష్, మోషే, శ్యామల పాల్గొన్నారు.



విద్యా కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థి లోకం కన్నెర్ర

పేపరు లీకేజీలను నిరసిస్తూ చేపట్టిన విద్యా సంస్థల బంద్ సక్సెస్

ప్రజాశక్తి-మార్కాపురం

దేశ వ్యాప్తంగా గురువారం నాడు తలపెట్టిన విద్యా సంస్థల బంద్ మార్కాపురంలో సక్సెస్ అయ్యింది. దేశ వ్యాప్తంగా నాణ్యమైన వైద్యులను అందించే నీట్ పరీక్ష పత్రాలు లీక్ అవ్వడం, పెద్దఎత్తున అమ్మకం, కొనుగోలు జరగడంపై వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు ఆందోళన చేపట్టాయి. ప్రభుత్వాల తీరుకు నిరసనగా చేపట్టిన బంద్ మార్కాపురంలో విజయవంతమైంది. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె విజయ్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎం రాజు మాట్లాడారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని అన్నారు. దేశానికి నాణ్యమైన డాక్టర్లను అందించే నీట్ పరీక్ష పేపరు అమ్మకం, కొనుగోలు జరగడం దుర్మార్గమైన విషయమన్నారు. ఇవన్నీ బిజెపి పాలిత ప్రాంతాల్లోనే జరిగాయని, దీనిపై దేశ ప్రధాని నరేంద్రమోడీ కనీసం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. బంద్‌తో ప్రభుత్వాలు దిగిరాకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బంద్‌లో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు రాజేష్, పట్టణ నాయకులు అజయ్, రాము, శ్రీను నాగూర్, పిడిఎస్‌యు మండల కన్వీనర్ పి కోటేశ్వరరావు, నాయకులు జైపాల్, యం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

దర్శి: దేశవ్యాప్తంగా ఎన్‌టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)ను రద్దు చేయాలని, నీట్‌లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ దర్శిలో విజయవంతమైంది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కెవి పిచ్చయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగాన్ని, పరీక్షల విధానాన్ని కాపాడుకోవడానికి మరో స్వాతంత్ర్య పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బి నరసింహ, శ్రీరామ్, ప్రభుదేవా, భగత్, యేసు, రాజు, డివైఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వర్లు, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండపి: కొండపిలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా హైస్కూల్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు కొండపి జూనియర్ కళాశాల విద్యార్థులతో గాంధీ బొమ్మ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీ మస్తాన్, వై చంద్రశేఖర్, కోటేశ్వరమ్మ, కత్తి శ్యామ్, కత్తి నాగ, ఏ అజయ్ కుమార్, జి సుజా, కె అక్షయ, ఈ కోమలిక, టీ మల్లేశ్వరి, డి ప్రవల్లిక, కే భాను, ఎస్కే మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: నీట్ పరీక్షపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం శింగరాయకొండ బాలుర హైస్కూల్ మరియు జూనియర్ కాలేజ్ విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ శింగరాయకొండ పట్టణ కార్యదర్శి అజయ్‌కుమార్ మాట్లాడుతూ పేపరు లీకులన్నీ బిజెపి పాలిత ప్రాంతాల్లోనే జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో ఈ పోరాటాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమంత్, చందు, ఆకాష్, శివ, దేవరాజు పాల్గొన్నారు.



మార్కాపురంలో తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహిస్తున్న విద్యార్థులు

యర్రగొండపాలెం: నీట్, యూజిసి నెట్ పరీక్ష పేపర్ లీక్‌ను నిరసిస్తూ గురువారం యర్రగొండ పాలెం పట్టణంలో కేజీ నుంచి డిగ్రీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూయించి బంద్ నిర్వహించారు. ఎన్టీఏ వ్యవస్థను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు హిదయతుల్లా, నాయకులు జయప్రకాష్, నాగరాజు, చరణ్ తేజ, జీవన్, ఉదయ్ భాస్కర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యూల ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూయించి బంద్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం రాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయి. దేశానికి డాక్టర్లను అందించే నీట్ పరీక్ష పేపరు అమ్మకం, కొనుగోలు చేయడం దుర్మార్గమైన విషయం. ఇవన్నీ బిజెపి పాలిత ప్రాంతాల్లోనే జరిగాయి. దీనిపై దేశ ప్రధాని కనీసం స్పందించకపోవడం సరైంది కాదు. ఈ ఘటనను ఖండిస్తూ దేశ వ్యాప్తంగా బంద్ నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె విజయ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మురళీకృష్ణ, గణేష్‌రెడ్డి, దేవా, తిరుపతయ్య, పిడిఎస్‌యూ మండల కన్వీనర్ కోటేశ్వరరావు, నాయకులు జయపాల్, చిట్టిబాబు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: నీట్ పరీక్ష పేపర్ల లీకేజీపై సమగ్రంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కే మాల్యాద్రి డిమాండ్. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా పామూరులో ప్రభుత్వ హైస్కూల్, ప్రైవేటు విద్యాసంస్థలు సంపూర్ణంగా బందుకు పిలుపునిచ్చాయి. సుప్రీంకోర్టు జడ్జి చేత సమగ్రంగా విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ అల్లభక్షు, జెవివి నాయకులు కే శంకర్, నవీన్, నరేష్, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: నీట్ పరీక్షల పేపరు లీకేజ్ బాధ్యులను శిక్షించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపు నివ్వడంతో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగుండూరులో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ, హైస్కూల్‌తో పాటు ప్రయివేట్ పాఠశాలలు మూయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అత్తంటి కుమార్ రాజా మాట్లాడారు. బంద్‌కు సిఐటియు నాయకులు మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అత్తంటి జేమ్స్, పాలపర్తి శ్రీకాంత్, సారికుక్కు విజయ్, నితిన్, అజయ్, సిఐటియు నాయకులు జి బసవపున్నయ్య, ఎన్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: దేశవ్యాపిత విద్యార్థి సంఘాల బంద్‌లో భాగంగా చీమకుర్తిలోని అన్ని విద్యాసంస్థలను సంఘాల నాయకులు మూయించారు. తరవాత జూనియర్ కాలేజి నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి దేవరాజు మాట్లాడారు. పరీక్షల్లో అవకతవకలు జరిగితే సహించేది లేదని అన్నారు. ఈ బందులో పాల్గొన్న విద్యార్థులకు, సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఈ పోరాటాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజు, మండల నాయకులు ఎస్కె నాగుల్ మీరా, బ్రహ్మయ్య, దుర్గరావు, ఇత్తడి శ్రీకాంత్, మహేంద్ర, గణేష్, షరీఫ్ పాల్గొన్నారు.

కొత్తపట్నం: నీట్, నెట్ పరీక్ష పేపరు లీకేజీలను నిరసిస్తూ చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎస్.స్వామిరెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పరీక్ష పేపర్లు లీకు కావడం దారుణ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పి.సోమరాజు, పి.శ్రీను,కె.శ్రీను, మాజీ నాయకులు పి.నాగరాజు పాల్గొన్నారు.



వాటర్ షెడ్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

వాటర్ షెడ్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలంలోని కొణిజేడు గ్రామంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా గురువారం పర్యటించారు. గ్రామంలో డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకం కింద చేపట్టిన పనులను పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎంత విస్తీర్ణంలో ఈ పనులు చేపట్టారు. ఇందుకోసం చేసిన ఖర్చు ఈ పనుల ద్వారా కలిగే ప్రయోజనం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొణిజేడు గ్రామంలో వున్న చెరువును పరిశీలించారు. ప్లాంటేషన్‌లో భాగంగా ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డ్వామా పిడి అర్జునరావు, వాటర్ షెడ్స్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ వందర్‌మన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన 'ముత్తుముల'

ప్రజాశక్తి-గిద్దలూరు

ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ తమీమ్ అన్సారియాని ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గిద్దలూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఆయన మాట్లాడారు.



కలెక్టర్‌కు బొకే ఇస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యేను కలిసిన షాపు ఓనర్స్

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావును కర్నూల్ రోడ్డు షాపు ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం వారి ఛాంబర్‌లో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒంగోలు కర్నూల్‌రోడ్‌లోని సమస్యలను వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో నిర్వహించే కర్నూల్ రోడ్డు షాపు అసోసియేషన్ విస్తృత సమావేశానికి ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రోడ్డు షాపు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చేరెడ్డి లక్ష్మణ్ కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారెళ్ళ సుబ్బారావు, కోశాధికారి ఉన్నవ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు కొల్లా మధు(బుజ్జి), ఉన్నవ రామారావు, వుడ్ ల్యాండ్ కిరణ్, గ్రంధి పార్థసారథి, వలేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రవేశం కార్యక్రమాలు నిర్వహించాలి

ప్రజాశక్తి-చీమకుర్తి: జిల్లా 1నుంచి 8వ తరగతి వరకు అన్ని పాఠశాలలలో విద్యాప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానటరింగ్ అధికారి ఎం రమేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంఆర్‌సిలో ఎంఈఓ, సిఆర్‌పిల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దీక్షా యాప్ ద్వారా తప్పక లాగిన్ కావాలన్నారు. లెవల్-2 విద్యా ప్రవేశ కృత్యాలు వంద శాతం నమోదు చేయాలన్నారు. నేను బడికిపోతా కార్యక్రమంలో భాగంగా డ్రాపవుట్, బడి బయట పిల్లలను పాఠశాలలో నమోదు చేయాలన్నారు. శుక్రవారం మధ్యాహ్నంలోపు జిల్లాలో విద్యాప్రవేశం లాగిన్ కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ కె శివాజీ, సిఆర్‌పిలు జయరావు, మాలకొండయ్య, విక్టోరియారాణి, సుబ్బయ్య, వెంకటరావు, ప్రసాదు, ప్రవీణ్ పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. పూల బొకేను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను వంద పడకల వైద్యశాలగా మార్చాలని, వైద్యశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రిని ఆయన కోరారు. వెనుకబడిన కనిగిరి ప్రాంతం అభివృద్ధికి సహకారం అందించాలని ఆయన కోరారు. కనిగిరి వైద్యశాలను అభివృద్ధి చేసేందుకు సహకారం అందిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి హామీ ఇచ్చారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేసి పేదలందరికీ కార్పొరేట్ తరహాలో వైద్య సేవలను అందేలా చూస్తానని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.



హెల్త్ మినిస్టర్‌ను కలిసిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

సూర్యవతి ఆశయ సాధనకు ఉద్యమిద్దాం: ఐద్వా

ప్రజాశక్తి-కొండపి

సంపన్న కుటుంబంలో పుట్టి సమాజ అభ్యున్నతి కోసం, సామాజిక కట్టుబాట్లపై సమరం సాగించిన మహిళా యోధురాలు మాని కొండ సూర్యవతి ఆశయ సాధనకు ఉద్యమిద్దామని అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. గురువారం పెరిదేపిలో సూర్యవతి 31వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు ఎ విశ్రాంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ సనాతన భావాలకు వ్యతిరేకంగా మహిళలను సంఘటిత పరిచి పోరాటాలు నిర్వహించటమే ఆమెకు మనం అర్పించే నివాళి అన్నారు. సూర్యావతి చిత్రపటానికి ఐద్వా మండల కార్యదర్శి అంగలకుర్తి మాధవి పూలమాల వేశారు.

శ్రీరామ్ మల్టీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో...

చిన్నారికి అరుదైన చికిత్స

- గొంతులో ఇరుక్కుపోయిన రూపాయి కాయిన్
- ప్రత్యేక పరికరంతో బయటకు తీసిన వైద్యులు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య శాలలో ఓ చిన్నారికి అరుదైన చికిత్స అందించారు. కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామానికి చెందిన లిక్షిత అనే ఐదేళ్ల చిన్నారి బుధవారం రాత్రి రూపాయి కాయిన్‌ను మింగింది. దీంతో చిన్నారి పరిస్థితి విషమంగా మారడంతో తల్లిదండ్రులు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణురాలు డాక్టర్ నడికట్టు మౌనికరెడ్డి ఎలాంటి ఆపరేషన్ లేకుండా ప్రత్యేక పరికరంతో చిన్నారి గొంతులో ఇరుక్కుపోయిన రూపాయి కాయిన్‌ను బయటకు తీసి లిక్షిత ప్రాణాలు కాపాడారు. ఈ వైద్య చికిత్సలో క్రిటికల్ కేర్ మరియు అనస్తీషియా వైద్యులు డాక్టర్ ఎన్ కుమార్ వర్మ పాల్గొన్నారు. చిన్నారి ప్రాణాలు కాపాడిన డాక్టర్ మౌనికరెడ్డికి చిన్నారి తల్లిదండ్రులు, శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ చాపల శాంతకుమారి అభినందనలు తెలిపారు.



చిన్నారికి చికిత్స నిర్వహిస్తున్న వైద్యులు

విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళి


బాపట్లలో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నరేంద్ర వర్మ


అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

స్వాతంత్ర ఉద్యమంలో తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలను ఫణంగా పెట్టిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో సూర్యలంక రోడ్డులో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెల్లదొరలను గడగడ లాడించి రేపటి తరానికి పూర్తి ప్రదాతగా, తెలుగు పౌరుషంతో మన్యం ప్రజల్లో స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన విప్లవ వీరుడు అల్లూరి అన్నారు. కార్యక్రమంలో మంతెన ఆనంద గజపతి రాజు, కె భాస్కరరాజు, పి శివాజీరాజు, జి రామకృష్ణంరాజు, జెడి ప్రసాద్, కరెంటు శ్రీను, ధర్మారావు, పి నరసింహమూర్తి రాజు, కళ్ళం హరినాధరెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం, ఇనగంటి గాంధీ పాల్గొన్నారు.

అద్దంకి : భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ పాలకులను గడ గడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పురపాలక కమిషనర్ సత్యనారాయణ అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి గురువారం ఘనంగా నివాళి అర్పించారు.

రేపల్లె : మన్య వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆర్‌డిఒ కార్యాలయంలో సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బి విజయేందరరావు, డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ, లావణ్య, శరత్, ప్రకాష్, ప్రసాద్, కోటయ్య పాల్గొన్నారు.

కారంచేడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ బాబురావు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో స్థానిక మండల ప్రజా పరిషత్ ఎఒ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మన్యం వీరుడు, స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి, స్వామి వివేకానంద 122వ వర్ధంతి వేరు వేరుగా ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గల విగ్రహాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. వివేకానంద సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, మూర్తి చేతుల మీదగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ జెడ్పిటిసి బండారు శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు రామనాథం రామకృష్ణ స్వామి వివేకానంద విగ్రహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ డిఎల్ పద్మజ, సూర్యపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం శర్మ, ఐలవరం, చెరుకుపల్లికి చెందిన ప్రముఖులు జజ్జనం హేమశంకరరావు, చక్రవర్తి పాల్గొన్నారు.

కర్లపాలెం : స్వతంత్ర సమర యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాలకేంద్రం వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పెనుమెత్స శివాజీ రాజు, హరినాధ రాజు, వెంకట రామరాజు, మంతెన హరినాధరాజు, నరేంద్ర వర్మ పాల్గొన్నారు.

పంగులూరు : బ్రిటిష్ అధికారుల నిరంకుశానికి వ్యతిరేకంగా మన్యం ప్రజలతో ఉద్యమించి, ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు ధన్యజీవి అని పలువురు కొనియాడారు. మండలంలోని చందలూరు గ్రామంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఇందుకూరి సుబ్బరాజు, అప్పలరాజు, చందలూరు సర్పంచి పెంట్యాల కృష్ణారావు, కందిమల్ల రామాంజనేయులు, వడ్డవలి లక్ష్మయ్య, పెంట్యాల వెంకటేశ్వర్లు (సిద్దు), అడ్డగడ్డ సతీష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాపట్ల : అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు. ప్రజా సంఘాల కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టి కృష్ణమోహన్, జి ప్రతాప్, టి సుభాషిని, కె శరత్ పాల్గొన్నారు.


అల్లూరి విగ్రహ వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు



అల్లూరి జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు


కనగాల మధు పాదయాత్రలో పల్లెకోన నాయకులు

కనగాల పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి 164 సీట్లు సాధించడం పట్ల కొల్లూరు మాజీ ఎంపీపీ, తెలుగు యుత రాష్ట్ర అధికార ప్రతినిధి కనకాల మధుసూదన్ ప్రసాద్ కొల్లూరు నుండి తిరుమలకు చేపట్టిన పాదయాత్రలో పల్లికోన గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రావూరి ప్రసాదు, రావూరి రాజేష్ గురువారం పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్ర 14రోజుల పాటు 400కిలోమీటర్లు కొనసాగనుందని తెలిపారు. దీనిలో భాగంగా గురువారం వేటపాలెం నుండి నాగులుప్పలపాడు వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. నిత్యం 60మంది పాదయాత్రలో కొనసాగుతున్నారు. పాద యాత్రకు చిన్నగంజాం ఎస్ఐ ఎం శ్రీనివాసరావు రక్షణ కల్పించారు.

జనసేన అధికార ప్రతినిధిగా దాసరి

ప్రజాశక్తి - వేమూరు


పత్రం అందుకుంటున్న దాసరి

జనసేన నియోజకవర్గ అధికార ప్రతినిధిగా పెరవలిపాలెం గ్రామానికి చెందిన దాసరి రంగను జనసేన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు గురువారం నియమించారు. నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన అధ్యక్షునితో పాటు కృషిచేసిన నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఊస రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చావలి, పెరవలి, పెరవలిపాలెం గ్రామాలకు చెందిన జనసైనికులు రంగాను అభినందించారు.

ఉచిత ఇసుక పాలసీ హర్షణీయం

ప్రజాశక్తి - కర్లపాలెం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇసుక ఉచితంగా ఇచ్చేందుకు నూతన పాలసీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా అన్నారు. స్థానికంగా గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. షేక్ షంషుద్దీన్, శవనం కోటిరెడ్డి, తుమ్మ ఉల్లారెడ్డి, పఠాన్ యూనిస్ ఖాన్, సయ్యద్ సమద్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - కర్లపాలెం


వాహన పత్రాలు పరిశీలిస్తున్న సిఐ

ప్రతి వాహన దారుడు వాహనం వద్దనే సరైన ధ్రువ పత్రాలు తప్పని సరిగా ఉంచుకోవాలని రూరల్ సిఐ హజరత్ బాబు అన్నారు. మండలంలోని నల్లమోతు వారిపాలెం సమీపంలో జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు తమ వద్ద సరైన ధ్రువపత్రాలు ఉంచుకోవాలని చెప్పారు. లేని యెడల అపరాధ రుసుం విధించనున్నట్లు తెలిపారు. మైనర్లు ఎవరు వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపితే తల్లితండ్రులకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ద్విచక్రవాహనంపై ప్రయాణం చేసేవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ దరించకపోయిన అపరాధ రుసుం విదిస్తామని అన్నారు.

దేశానికి కీర్తి తెచ్చిన పింగళి వెంకయ్య

ప్రజాశక్తి - బాపట్ల


పింగళి వెంకయ్యకు నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

జాతీయ పతాకానికి రూపకల్పన చేసి తెలుగు ప్రజల ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింపజేసిన పింగళి వెంకయ్య భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయి బాబు అన్నారు. పింగళి వెంకయ్య 61వ వర్ధంతి సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద గల పింగళి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ దేశ విదేశాల్లో రెపరెపలాడే మువ్వన్నెల జెండా తెలుగు వారి ఘనతను చాటు తోందన్నారు. తెలుగు వారికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవ, ప్రతిష్టలను తీసుకువచ్చిన పింగళి చిరస్మరణీయులని అన్నారు. తర తరాలకు తరగని పేరు, ప్రఖ్యాతిని ఆర్జించి పెట్టారని అన్నారు. జాతి అస్తిత్వానికి, మనుగడకు మూలమైన త్రివర్ణ పతాకాన్ని ఆయన మనకు అందించారని అన్నారు. అనేక దేశాల జెండాలు పరిశీలించి మన దేశ జాతీయ పతాకాన్ని రూపొందించారని అన్నారు. స్వాతంత్ర సమరంలో పోరాటానికి ఆయుధాన్ని మనకు అందించారని అన్నారు. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభలో ఆయన పాల్గొనడం విశేషమన్నారు. కార్యక్రమంలో ఎవివి ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డయేరియాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - పంగులూరు


మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

మండలంలోని కోటపాడులో గురువారం స్టాప్ డయేరియా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మదర్ షా ఆధ్వర్యంలో ర్యాలీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మదర్ షా మాట్లాడుతూ వర్షాకాలం రోగాల సీజన్లో అన్ని విధాలుగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వాంతులు విరోచనాలు రాకుండా సురక్షితమైన మంచినీటిని వాడుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని ప్రజలు తాగాలని కోరారు. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదని ఇంటిలో ఉన్న మరుగుదొడ్లనే ఉపయోగించాలనాు. మలవిసర్జన తరువాత సబ్బుతో చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, ఒకటి లేక నాలుగు సార్లు నీళ్ల విరోచనాలు అయితే వెంటనే డాక్టర్ని ఏఎన్ఎంని ఆశాను సంప్రదించాలని మదర్ షా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంగమ్మ, సిహెచ్ఓ బిందు ,గ్రామ నాయకులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న అనగాని శివప్రసాద్

సబ్సిడీపై వరి విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రైతులకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. రైతులకు సబ్సిడీపై అందించే వరి విత్తనాలను గురువారం కావూరు గ్రామంలో పంపిణీ చేశారు. కేజీకి రూ.5 చొప్పున బిపిటి, ఎంటియు రకాలను ఆయన పంపిణీ చేశారు. రుణాలు, సబ్సిడీ పథకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రేపల్లె అక్తర్ హుస్సేన్, నాయకులు ఎంఆర్‌కె మూర్తి, పూషడపు కుమారస్వామి, మండవ తాతాజీ, సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్, ఎఒ టి బాలాజీ గంగాధర్ పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఎంఇఒగా సురేష్

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఇంచార్జ్ ఎంఈఓ-1గా సురేష్ ఉద్యోగ బాధ్యతలు గురువారం చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంఈఓ1గా పని చేసిన కె హరిబాబు ఇటీవల ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో ప్రస్తుతం రేపల్లె ఎంఇఒగా పనిచేస్తున్న సురేష్ ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరి సహకారంతో విద్యా భివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆయనకు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘన నివాళి



రోశయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య



రేపల్లెలో రోశయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - చీరాల

ఉమ్మడి రాష్ట్ర మాజీ సిఎం డాక్టర్ కొణిజేటి రోశయ్య చిరస్మరణీయులని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. రోశయ్య 91వ జయంతి సందర్భంగా స్థానిక ఎంజిసి క్లాత్ మార్కెట్ వద్ద ఉన్న రోశయ్య కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వేముల చంద్రశేఖరరావు, గజవల్లి శ్రీనివాస రావు, గంజి పురుషోత్తం, తేల్లప్రోలు నాగేశ్వరరావు, కౌతారపు జనార్దన్, శ్రీనివాస్ తేజ పాల్గొన్నారు. మాజీ ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి వేరుగా నివాళి అర్పించారు.

అద్దంకి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్, ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ స్థాపకులు డాక్టర్ కొణిజేటి రోశయ్య 91వ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లోని రోశయ్య కాంస్య విగ్రహానికి శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సోమిశెట్టి సుబ్బరాయుడు, సెక్రటరీ, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశ్ పద్మేష్, మిత్తింటి సాయిపాల్గొన్నారు.

రేపల్లె : తెలుగు నేలపై అరుదైన రాజకీయ నాయకుడు కొణిజేటి రోశయ్యని ఆర్య వైశ్య సంఘం నాయకులు అన్నారు. డాక్టర్ కొణిజేటి రోశయ్య 91వ జయంతి వేడుకలు పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రోశయ్య కాంస్య విగ్రహానికి బిజెపి ఆర్య వైశ్య యువజన సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కాలేపల్లి ఈశ్వరబాబు, ఆలపాటి వేణుగోపాలరావు, వి రామకృష్ణ, బి రాంబాబు, ఎస్ రామకృష్ణ, ఎ ప్రసన్నకుమార్, వేముల రామకోటేశ్వరరావు, ఎం మల్లికార్జునరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణజేటి రోశయ్య 91వ జయంతి స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొలిశెట్టి సునీల్ కుమార్, టిడిపి ఉపాధ్యక్షులు ఇబ్రహీం బేగ్, బొలిశెట్టి శ్రీనివాసరావు, తూనుగుంట్ల ఈశ్వర బాబు, ఆత్మూరి మురళి, కూరళ్ళ రవికుమార్, వేల్పూరు నాగేశ్వరరావు, డొక్కు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్ : మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఘన నివాళులర్పించారు. శ్రీబాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో రోశయ్య జయంతి గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో అయినాబత్తిన ఘనశ్యామ్, రాచగల్ల వెంకట్రావు, టిడిపి నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, బొల్లినేని వాసుకృష్ణ, బండారు మదన్, తాతా చెంచయ్య గుప్తా, కొప్పురావూరి సురేష్, పల్లపోతు వెంకటేశ్వర్లు, ఆకుతోట చంద్ర, చలువాది బదరీనారాయణ, చీదెళ్ళ ఉమామహేశ్వరరావు, పల్లపోతు నాని, పబ్బిశెట్టి భాస్కర్‌రావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆర్మీ జవాన్ మృతి

ప్రజాశక్తి- బాపట్ల



రజ్జుబాషా (ఫైల్)

బాపట్ల పట్టణంలోని భావపురి కాలనీ కాలనీకి చెందిన ఇండియన్ ఆర్మీ ఉద్యోగి షేక్ రజ్జు బాషా (42) గుండెపోటుతో మృతి చెందాడు. జమ్ము కాశ్మీర్ లో విధులు నిర్వహిస్తుండగా గుండె పోటు రావడంతో ఆయన మృతి చెందాడు. ఈ మేరకు ఆర్మీ అధికారుల నుంచి గురువారం సమాచారం అందినట్లు మృతుడి కుటుంబ సభ్యులు, మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు తెలిపారు. రజ్జు బాషా మతదేహం శుక్రవారం బాపట్లకు చేరుకోవచ్చని వారు తెలిపారు.



టిడిపి నాయకులు సుబ్బారావుకు ఘన నివాళి

మంత్రి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

మండలములోని నాగులుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు మంగమూరి సుబ్బారావు ఇటీవల కాలంలో మరణించగా ఆయన దశదినకర్మకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పట్టణంలోని రెండో వార్డుకు చెందిన కాంట్రాక్టర్ నాదెంట రంగారావు నాలుగు రోజుల కిందట మృతి చెందగా ఆయన ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం తమ సమస్యను పరిష్కారానికి చొరవ చూపాలని మెప్మా ఆర్పీలు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు.



మంత్రి స్వామికి వేటెనేరియన్స్ అసోసియేషన్ అభినందనలు

మంత్రి స్వామికి అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వేటెనేరియన్స్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ రమేష్ బాబు ఆధ్వర్యంలో వెటనర్నీ అసిస్టెంట్ అసోసియేషన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ అసోసియేషన్, జూనియర్, వెటనర్నీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం అభినందనలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కోటేశ్వరరావు, ప్రభావతి, వాసు,తులసి, ధనలక్ష్మి రాజేశ్వరి,గోపి, రవిచంద్ర, చరణ్,ప్రగతి, పూపుస్పాంజలి శంకర్,శ్యామల, భవాని తదితరులు ఉన్నారు.



కార్మికుడిని సన్మానిస్తున్న సర్పంచి లలితకుమారి

పంచాయతీ కార్మికుడికి సన్మానం

ప్రజాశక్తి - కర్లపాలెం

కర్లపాలెం పంచాయతీ స్వీపర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన చల్లా చిన వెంకటేశ్వర్లు మంచి పేరుతో అందరి మనన్నులు పొందారని సర్పంచి నక్కా లలిత కుమారి అన్నారు. పంచాయతీ సిబ్బంది అందరూ కలసి ఆయనను గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి పఠాన్, కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

10వ తరగతి హిందీ పుస్తకం కఠినం

ప్రజాశక్తి - పర్చూరు

పదోతరగతి హిందీ పుస్తకం కఠినంగా ఉందని హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హనుమంతరావు అన్నారు. రాష్ట్రంలో సుమారు వెయ్యి పాఠశాలల్లో సిబిఎస్ఈని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. హిందీఏతర ప్రాంతమైన తెలుగు రాష్ట్రంలో ఎస్ఇఆర్‌టి పుస్తకాలను యథాటదంగా ప్రవేశపెట్టడం వలన హిందీ భాష విద్యార్థులు, ఉపాధ్యాయులకు సంకటంగా మారిందని తెలిపారు. మన రాష్ట్రంలో 6వ తరగతి నుండి హిందీ అక్షర జ్ఞానం ఇవ్వనున్నట్లు తెలిపారు. 9వ తరగతి, 10వ తరగతి హిందీ పాఠ్య పుస్తకం ద్వితీయ భాషగా హిందీ నేర్చుకుంటున్న మన విద్యార్థులకు కొండంత భారంగా మారిందని తెలిపారు.

గ్యాస్ లీకై వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని నిజాంపట్నం రోడ్డులో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో వంట చేసే సమయంలో గ్యాస్ లీకై యజమాని అనిల్‌కు శరీరం బాగా కాలి గాయాలైనట్లు అగ్నిమాపక అధికారి సాంబశివరావు తెలిపారు. సమాచారం అందిన వెంటనే మంటలు అదుపు చేసినట్లు తెలిపారు. అనిల్ రేపల్లె ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు.

భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

భూ సార పరీక్షలపై మండలంలోని వడ్డీవారిపాలెంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు భూసార పరిరక్షణ, మట్టి నమునాల సేకరణపై శిక్షణ గురువారం నిర్వహించారు. గుంటూరు వ్యవసాయ సాంకేతితో యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డిపిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రయోగాలు చేయడానికి, మట్టి నమూనాలను విశ్లేషించడానికి, నేలలో మనోహరమైన జీవవైవిధ్యాన్ని అన్వేషించడానికి అవకాశాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఆచరణాత్మక కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా, విద్యార్థులు క్లిష్టమైన ఆలోచనా నైపుణ్యాలు, సమస్య-పరిష్కార సామర్థ్యాలు, పర్యావరణ వ్యవస్థల పరస్పర అనుసంధానంపై సంపూర్ణ అవగాహన అభివృద్ధి చేస్తారని అన్నారు. విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు



భూ సార పరీక్షలు చేస్తున్న విద్యార్థులు

స్థిరమైన వ్యవసాయ పద్ధతుల గురించి యువతకు అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు. పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న ల్యాబ్‌లలో విద్యార్థులు నమూనాలను సేకరించి విశ్లేషించి రైతులకు నివేదికలు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ ఆర్ విజయబాబు, గుంటూరు రాజ వంశీ వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఐటిఐతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఐటీఐతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తొందరగా లభిస్తాయని జిల్లా ఉపాధి కల్పన అధికారి హారిక సౌగంది అన్నారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాల్లో జిల్లా కన్వీనర్, నిజాంపట్నం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సుధాకరబాబు ఆధ్వర్యంలో క్యాంపస్ రిక్రూమెంట్ డ్రైవ్ గురువారం నిర్వహించారు. ఈ క్యాంపస్ రిక్రూమెంట్ డ్రైవ్‌లో వివిధ కంపనీల యాజమాన్యాలు, జిల్లాలోని ప్రైవేట్ ఐటిఐ కాలేజీల



ప్రాంగణ ఎంపికల్లో ఉపాధి కల్పన అధికారి హారిక

ప్రిన్సిపాల్స్, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐల నుండి 300 మంది ట్రైనీస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీఐలో ఉన్న వివిధ ట్రేడ్స్ ప్రాముఖ్యత, ఎంప్లాయిమెంట్ అవకాశాలు వివరించారు. ఉద్యోగాలకు ఎంపికైన తర్వాత ట్రైనీస్ కంపనీస్ నందు ఎలా ఉండాలనే విషయాలు వివరించారు. స్వయం ఉపాధి గురించి గూడవల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్యాంప్రసాద్ వివరించారు.

వరి విత్తనాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - పర్చూరు

బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు చెరుకూరులో వరి రకాలపై అవగాహన కల్పించారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ మురళీధర్ నాయక్, డాక్టర్ జె రాధాకృష్ణ, డాక్టర్ ఎం ఉషా మాట్లాడారు. చిరు సంచుల ప్రదర్శనలో భాగంగా చెరుకూరు రైతులకు బిపిటి -3082, బిపిటి -2782 (భవతి) రకాలను ఉచితంగా పంపిణీ చేశారు. బిపిటి -5204 రకానికి ప్రత్యామ్నాయంగా ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు జీ నాగబాబు, స్థానిక రైతులు దాసరి రామకృష్ణ, దాసరి సురేష్, పాలేటి రామరాజు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

అన్నదాతల ఉన్నతే లక్ష్యం : ఏలూరి

ప్రజాశక్తి - పర్చూరు

అన్నదాతల ఉన్నతే లక్ష్యంగా పాలన సాగిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో వ్యవసాయ అనుబంధ శాఖలైన అగ్రికల్చర్, ఆర్టికల్చర్, మార్కెటింగ్ శాఖల సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.


రోడ్డు ప్రమాదంలో చుక్కల దుప్పి మృతి

ప్రజాశక్తి - పంగులూరు

గుర్తు తెలియని వాహనం ఢీకొని చుక్కలు దుప్పి మృతి చెందిన సంఘటన మండలంలోని కశ్యాపురంలో అద్దంకి వెళ్లే రహదారిలో బుధవారం రాత్రి జరిగింది. రేణింగవరం పోలీసులు సంఘటనను అటవీ శాఖ అధికారులకు తెలిపారు. విషయం తెలుసుకున్న బీట్ ఆఫీసర్ రమేష్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఎ శ్రీనివాసరావు, శిక్షణ అధికారి వై జాన్సన్ సంఘటనా స్థలానికి చేరుకుని సమీప స్థలంలో దుప్పిని దహనం చేశారు.

వంగవీటి రంగా ఆశయ సాధనకు కృషి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన కీర్తిశేషులు వంగవీటి రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి రంగా 77వ జయంతి గురువారం నిర్వహించారు. తొలుత వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే దామచర్ల కోసి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆనాడు రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి వంగవీటి రంగా కృషి చేశారన్నారు. ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు. వంగవీటి రంగా జయంతి వేడుకలను ఏటా నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవకుమార్‌ను ఎమ్మెల్యే దామచర్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శింగరాజు రాంబాబు, అయినాబత్తిన ఘనశ్యామ్, బండారు మదన్, రాచగర్ల వెంకట్రావు, కాపు సంఘ నాయకులు గ్రంధె శ్రీనివాసరావు, కొప్పోలు శ్రీనివాసరావు, శ్రీపతి సుబ్బయ్య, జనసేన పార్టీ నాయకులు జడా బాలనాగేంద్రం, చెన్నంశెట్టి శివ, ఉమ్మిడిశెట్టి శ్రీనివాసరావు, లింగంశెట్టి సుబ్బయ్య, తోటకూర రాము, అద్దెపల్లి మోహన్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

వంగవీటి రంగా జయంతిని పురస్కరించుకొని ఆయన అభిమానుల ఆధ్వర్యంలో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేస స్పందన లభించింది. రక్తదాన శిబిరాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ప్రారంభించారు.

కౌలు రైతుల చట్టాన్ని రద్దు చేయాలి

మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామికి వినతి



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వైసిపి ప్రభుత్వం తెచ్చిన కౌలు రైతుల చట్టాన్ని రద్దు చేసి 2011 భూ ఆధీకృత రైతుల చట్టాన్ని అమలు చేయాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామిని కౌలు రైతు సంఘ నేతలు కోరారు. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని మంత్రి స్వగృహంలో గురువారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయాన్ని 80 శాతం కౌలు రైతులు, చిన్న, సన్నకారు రైతులే సాగు చేస్తున్నారన్నారు. వీరంతా ప్రైవేటు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తున్నారన్నారు. ఎలాంటి ఆసరా లేని కౌలు రైతుల రక్షణ కోసం, రైతు సంఘాల పోరాట ఫలితంగా 2011లో కౌలు రైతుల రక్షణ కోసం భూ అధీకత రైతుల చట్టం (2011) ని తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం భూ యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా గ్రామ సభలు నిర్వహించి, ప్రభుత్వమే కౌలు రైతులను గుర్తించి, గుర్తింపు కార్డులు ఇచ్చేదన్నారు. భూ యజమాని నుంచి ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ రెవెన్యూ అధికారులు, తహశీల్దార్ నివత్తి చేసి గుర్తింపు కార్డులు ఇచ్చేవారన్నారు. కార్డులు రావటంతో పంట రుణాలు, ప్రభుత్వ రాయితీలు కౌలు రైతులకు నేరుగా అందేవన్నారు. ఈ పరిస్థితులలో 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2011 కౌలు రైతుల చట్టాన్ని రద్దుచేసి, ఆంధ్రప్రదేశ్ పంటల సాగుదారుల హక్కు చట్టం (సి సి ఆర్ సి) ని తీసుకు వచ్చిందన్నారు.. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం భూ యజమాని కౌలు ఒప్పందం పత్రంపై సంతకం చేయాలని, ఈ పరిస్థితిని ఆసరా చేసుకున్న భూ యజమానులు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇచ్చేందుకు అంగీకరించటం లేదన్నారు. అఖరికి కౌలు రైతుల పేరున పంట నమోదు(ఈక్రాప్ బుకింగ్) కూడా చేయనివ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.మాబు, వి.బాలకోటయ్య, నాయకులు ఎస్‌కె.మీరాసా, రాంబాబు, వి.మోజెస్ పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందేలా కృషి : కలెక్టర్



ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అభివద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందేలా కషి చేస్తానని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్‌గా వెంకట మురళి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ నుంచి చార్జ్ తీసుకున్నారు. తొలుత అధికారులు కలెక్టర్‌ను ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ప్రజలనుద్దేశించి మీడియాతో మాట్లాడారు. బాపట్ల జిల్లాను అభివద్ధి చేసేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు కలిసి పని చేద్దామని తెలిపారు. జిల్లా అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రులతో కలిసి చర్చిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, లక్ష్యాలను అధిగమించేలా యంత్రాంగం టీం వర్క్‌గా పనిచేయాలన్నారు. ప్రభుత్వం, ప్రజల ఆకాంక్షలకు తగినట్టుగా ప్రభుత్వ ఉద్యోగులంతా క్రమశిక్షణ, జవాబుదారీ తనంతో తమ విధులు నిర్వహించాలన్నారు. నిజాయతీ, బాధ్యతతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ చేరువయ్యేలా చూడాలన్నారు. అనంతరంకలెక్టర్ వెంకట మురళిని అదనపు ఎస్‌పి విఠలేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా అధికారులు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్‌డిఒలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

సీతారామరాజుకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

స్వాతంత్రోద్యమానికి అల్లూరి సీతారామరాజు ఆంధ్ర రాష్ట్రంలో బీజాలు వేశారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జయంతి కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, బాపట్ల ఆర్‌డిఒ రవీందర్, ఎస్‌సి సంక్షేమ సాధికారత అధికారి జె రాజదిబోరా, కలెక్టరేట్ ఎఒ లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

అల్లూరి సీతారామ రాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అడిషనల్ ఎస్‌పి టిపి.విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్‌ఐ డి.శ్రీనివాస్ రెడ్డి, అడ్మిన్ ఆర్‌ఐ షేక్ మౌలుద్దిన్, సిఐ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మధ్యాహ్న భోజన పథక కార్మికులు, స్కూల్ శానిటేషన్ వర్కర్ల అక్రమ తొలగింపులు ఆపాలని కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కల్పన కోరారు. జిల్లా కలెక్టర్‌ను గురువారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కల్పన మాట్లాడుతూ మధ్యాహ్నభోజన పథక కార్మికులకు గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నాని తెలిపారు. ప్రభుత్వం మెనూ ప్రకారం ఆహారాన్ని వండిపెడుతున్నారన్నారు. కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. మౌలిక సదుపాయాలు సక్రమంగా లేకపోయినా, ప్రభుత్వం నుంచి వేతనాలు, బిల్లులు సక్రమంగా చెల్లించకపోయినా కార్మికులు పనిచేస్తున్నారన్నారు. అప్పులుచేసి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ వంటచేసి పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావటంతో పని నుంచి మానుకున్నట్లు లేఖలపై సంతకాలు చేయాలని హెడ్మాస్టర్ ద్వారా నాయకులు ఒత్తిళ్ళు తెస్తున్నారన్నారు. తమను ఎందుకు తప్పిస్తున్నారో లిఖితపూర్వకంగా ఇవ్వాలని కోరినా పట్టించుకోవడం లేదన్నారు. సామన్లు బయటకు వేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. పాత వారినే కొనసాగించాలన్నారు. విధుల నుంచి తప్పించే విషయమై గతంలో కోర్టుకు వెళ్ళిన సందర్భంగా కమిషనర్ ప్రత్యేక ఉత్తర్వులు జీవో నెంబర్ 74ను పక్కాగా అమలు చేయాలన్నారు. మధ్యాహ్నభోజన పథక కార్మికులను, స్కూల్ శానిటేషన్ వర్కర్లను తొలగించకుండా అన్ని మండల విద్యాశాధికారి కార్యాలయాలకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఈశ్వరమ్మ, అన్నమ్మ, చెన్నమ్మ చెన్నలక్ష్మి,ఎస్.ప్రేమ పాల్గొన్నారు.